# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

## Alumni Talk

**10-1-2019**




The department of Electronics and Communication Engineering in Madanapalle Institute of Technology & Science is not only known for its best academic performance but also for its extra - curricular activities. And as a part of it, the department of ECE conducted a small alumni talk on 10-1-19 in order to motivate the students and help them to take a right step towards their career.

One of the alumni of MITS Ms. K. MANASA was invited and she delivered a valuable speech which made the students more confident and aware of the skills required by engineers that an industry is looking for. Further, there was an interaction session during which the students actively participated and asked her questions to which she replied and helped them to select a right path towards their future.

Press Release



**మిట్స్‌లో కెరీర్ గైడెన్స్‌పై బిటెక్ విద్యార్థులకు అవగాహనా సదస్సు**

**కురబలకోట జనవరి 10 (ప్రభ న్యూస్)** మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు బిటెక్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ విద్యార్థిని కె.వి. మానస మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క బిటెక్ డిగ్రీ మాత్రమే సరిపోదని అన్నారు. ప్రతి విద్యార్థి కెరీర్‌కు కమ్యూనికేషన్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఎంబెడెడ్ సిస్టమ్‌కు వియల్‌యస్‌ఐకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రతి కంపెనీలో కూడా ఎంబెడెడ్ సిస్టమ్ తెలిసినా కూడా వియస్‌యస్‌ఐ గురంచి ఎక్కువగా పోకస్ చేస్తారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వారి కెరీర్ లో ఉద్యోగం హార్డ్ వేర్ రంగంలోనా లేదా సాఫ్ట్‌వేర్ రంగంలో చేయాలా అన్నది నిర్ధారించుకోవాలని అన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా ఉద్యోగ అవకాశాలు ఈ రెండింటిలోను ఉంటాయని అన్నారు. చదువుతో పాటు పలు అంశాలపై అవగాహన, నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, ఈసిఈ విభాగాధిపడి డాక్టర్ రాజశేఖరన్, డాక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మానస

Fri, 11 January 2019
epaper.prabhanews.com/c/35681764



**మిట్స్‌లో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు**

విశాలాంధ్ర- కురబలకోట : మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగము వారు బి.టెక్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగహన సదస్సును నిర్వ హించినారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వపు విద్యార్థిని కె.వి.మానస మాట్లాడాతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క బి.టెక్ డిగ్రీ మాత్రమే సరి పోదని, ప్రతి విద్యార్థి కెరీర్‌కు కమ్యూనికేషన్ చాలా ఉపయోగపడుతుంది. ముక్యంగా ఎలెక్ట్రానిక్స్ విభాగంలో ఎంబెడెడ్ సిస్టమ్‌కు వి.ఎల్.ఎస్.ఐకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రతి కంపెనీలో కూడా ఎంబెడెడ్ సిస్టమ్ తెలిసిన కూడా వి.ఎల్.ఎస్.ఐ గురుంచి ఎక్కువ గా ఫోకస్ చేస్తారని విద్యార్థులతో అన్నారు. విద్యార్థులు వీటిపై ఎక్కువ ఫోకస్ చేయాలనీ అన్నారు. ముక్యంగా విద్యార్థులు వారి కెరీర్ లో ఉద్యోగం హార్డ్వేర్ రంగంలోన లేదా సాఫ్ట్వేర్ రంగంలో చేయాలనేధీ ముక్యంగా నిర్ధారించుకోవాలి. విద్యార్థులకు చాలా ముఖ్యమైన విషయం. ఉద్యోగ అవకాశాలు ఈ రెండింటిలోనూ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. నా కెరీర్ కు స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలో ప్రోగ్రాం చాలా ఉపయోగ పడిందని, ఈ కార్యక్రమంలో ముక్యంగా టెక్నాలజీ పరంగా ట్రైనింగ్‌తో పాటు ఒక ఎంట్రెప్రేనియర్‌గా స్థిర పడాలంటే కావలసినా స్కిల్స్‌ను అందులో నేర్పించారని అన్నారు. విద్యార్థులు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరిచే విధంగా వారి కెరీర్‌ను అలమర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.రామనాథన్, ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్.రాజశేఖరన్, అలుమ్నిరిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్.రమేష్ రెడ్డి పాల్గొన్నారు.